



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 8 సెప్టెంబర్ 2025 పేజీలు 8

## అలయ్ బలయ్ కార్యక్రమానికి
# స్పీకర్‌కు ఆహ్వానం...

స్పీకర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను అలయ్ బలయ్ కార్యక్రమానికి హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. ఆదివారం స్పీకర్‌ను అధికార నివాసంలో దత్తాత్రేయ కలిసి అక్టోబర్ 3న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందించారు.

## ఆత్మ స్థైర్యానికి, మనోధైర్యానికి
# కరాటే ఎంతో ముఖ్యమైనది....



### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకరపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 7) ఆత్మస్థైర్యానికి, మనో ధైర్యానికి కరాటే ఎంతో ముఖ్యమైనదని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం రోజున శంకరపల్లి మండలంలోని మోకిలాలోని రవీందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన 11వ స్టేట్ లెవెల్ సక్సెస్ షోటో కాన్ కరాటే డు -ఇండియా ఛాంపియన్షిప్ 2025 ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ కరాటే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన కరాటే పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వలన మనలో ఆత్మస్థైర్యం, మనోధర్యం కలుగు తుందని అన్నారు. మిగతా 2లో




# గుప్త నిధుల కోసం వేట..

- పాడుబడిన ఇంట్లో ఆగంతకుల తవ్వకాలు - ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు - బషీరాబాద్ మండల కేంద్రంలో ఘటన



**బషీరాబాద్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** గుప్త నిధుల కోసం గుర్తుతెలియని ఆగంతులు వేట మొదలెట్టారు. ఓ పాడుబడిన ఇంట్లో తవ్వకాలకు పాల్పడ్డారు. ఈసంఘటన ఆదివారం బషీరాబాద్ మండల కేంద్రంలో వెలుగులోకి రాగా స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు, పోలీసులు ప్రాథమికంగా తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఓ కాలనీలో పాడుబడిన ఇళ్లు ఉంది. ఆదివారం ఉదయం ఆ ఇంట్లో నుంచి తవ్వకాలు చేస్తున్న శబ్దాలు వచ్చాయి. అనుమానం కలిగిన స్థానిక కాలనీ ప్రజలు బషీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే పాడుబడిన ఇంట్లో ఆ వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు ప్రచారం జరిగింది. ఇందుకు సాక్షంగా ఇంట్లో పూజలు చేసిన ఆగరబత్తిలు, తవ్వకాలు చేసిన ఆనవాళ్లు కనిపించాయి. ఈ సంఘటన మండల కేంద్రంలో కలకలం రేపింది. మరోవైపు పోలీసులు ప్రశాంత్, మహేష్, పట్లోళ్ల శ్రీనివసా, మొయిజ్, శివల అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. మరోకరి ఆచూకీ తెలియాల్సి ఉందని, సమగ్ర విచారణ తరువాత వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# ఘనంగా ముగిసిన వినాయక నిమజ్జనోత్సవం

▶▶ లక్షల్లో పలికిన వినాయక లడ్డూ వేలం ▶▶ అన్నోజిగూడలో కాకి దశరథ ముదిరాజ్ 1.45 లక్షలు, దెబ్బడగూడ డీవీకె గ్రూప్ 1.38 లక్షలకు కైవసం



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 07): నవ రాత్రులు ప్రత్యేక పూజలు అందుకుని ఘనంగా భక్తిశ్రద్ధలు, ఆటపాటలతో వినాయకుని నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలో చివరి రోజు గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగాయి.

★అన్నోజిగూడలో ఆదిత్య యూత్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. వినాయన లడ్డూ వేలంపాటలో గ్రామానికి చెందిన కాకి దశరథ ముదిరాజ్ 1 లక్ష 45 వేల500 వందలకు రూపాయలకు కైవసం చేసుకున్నారు. లడ్డూ గ్రహితకు నిర్వహకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు డి.విఘ్నేష్, గోరెంకల రామకృష్ణ,పి.వెంకటేష్, డి.రాజు,జి. గణేష్ తదితరులు పాల్గొన్నారు. మిగతా 2లో

# గణేష్ నవరాత్రోత్సవాలకు రూ.1,41, 500ల విరాళాలిచ్చిన బికెఆర్

▶▶ మండల వ్యాప్తంగా 23 గణేష్ ఉత్సవకమిటీలకు విరివిగా విరాళాలు అందజేసిన భట్టు కుటుంబం ▶▶ ప్రజాసమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధితో పాటు విద్యాభివృద్ధి,భక్తిభావాల పెంపుకు సంపూర్ణ సహకారం : ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధరెడ్డిలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 07): భక్తిభావాలు, ఆధ్యాత్మికత పెంపుతో ప్రజల్లో సోదరాభావం పెరిగి సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని బలంగా నమ్ముతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి దంపతులు అన్నారు. అనునిత్యం పేదల పరమావధే లక్ష్యంగా ముందుకు సాగిన ఆమనగల్లు పూర్వపు పంచాయతి సమితి అధ్యక్షులు దివంగత భట్టు రుక్మారెడ్డి అడుగుజాడల్లో ముందుకుసాగుతూ కొల్కులపల్లి గ్రామంతో పాటు మాడ్గుల మండలాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నట్లు వారు వివరించారు. ఈ మేరకు ఆదివారం భట్టు అనురాధకిషన్‌రెడ్డి దంపతులు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ గుడి, బడి బాగున్న గ్రామాలు వేగవంతంగా అభివృద్ధి చెందుతాయని బలంగా నమ్మి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల పెంపు, విద్యాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నామని, ప్రభుత్వం ద్వారానే కాకుండ దాతలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు, పూర్వవిద్యార్థులు, గ్రామస్థుల సహకారంతో కొల్కులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఇప్పటికే లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులు పూర్తిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా భక్తిభావాల పెంపుకు కొల్కులపల్లి గ్రామపంచాయతిలో వివిధ ఆలయాల పునఃనిర్మాణం చేయించడం జరిగిందని బికెఆర్ దంపతులు తెలిపారు.

మండల వ్యాప్తంగా 23 ఉత్సవకమిటిలకు రూ.లక్షా 41వేల500ల విరాళం

గణేష్ నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మాడ్గుల మండలంలోని కొల్కులపల్లి, ఆర్కపల్లి, నర్సాయపల్లి, గుడితాండ తదితర గ్రామాలు, తాండాలకు చెందిన 23 గణేష్ ఉత్సవకమిటీలకు లక్షా 41వేల 500 రూపాయల విరాళాలు అందజేసినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ అనురాధరెడ్డిలు వెల్లడించారు. ఈ సందర్భంగా కొల్కులపల్లిలో బాల గణేష్ యూత్ అసోసియేషన్ ఉత్సవ కమిటికి 5వేల రూపాయలను కార్య నిర్వాహకులు మారంపల్లి సోమయ్య, బై యాదయ్యలకు అందజేయగా ఇదే గ్రామంలోని శ్రీ వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు రెడ్డమోని జగన్ , వెంకటేష్. లకు 3వేలు, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాకులు పోలే మహేష్, పోలే యాదయ్యలకు 5వేలు, శివ గణేష్ యూత్ అసోసి యేషన్ కార్యని ర్వాహకులు గోదల పర్వత రెడ్డి,జింకల యాదయ్యలకు 5వేలు, శ్రీ వినాయక ఉత్సవ సమితి కార్యనిర్వాహకులు వడ్డేపల్లి డిష్ యాదయ్య, వడ్డేపల్లి



పర్వతాలుకు 5వేల రూపాయల విరాళాలు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా గణేష్ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు రెడ్డమోని రాజు, శివలకు 5వేలు, శివాజీ యూత్ అసోసియేషన్ ఉత్సవకమిటి కార్యనిర్వాహకులు జెనిగెల దుర్గాప్రసాద్,మొగుతాల జగన్‌లకు 5వేల రూపాయలు, శ్రీ రేణుక ఎల్లమ్మ యూత్ అసోసియేషన్ ఎర్రం శివకుమార్, పోలే కృష్ణలకు 5వేలు, బంజారాహిల్స్ కాలనీ ఉత్సవకమిటి కార్యనిర్వాహకులు మారంపల్లి జంగయ్య, జింకల యాదగిరిలకు 5వేల రూపాయలు, శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్‌కు 5వేలు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఉత్సవకమిటికి 5వేలు, బాబూ జగ్జీవన్ రావ్ యూత్ అసోసియేషన్‌కు 5వేలు, యువశక్తి యూత్ అసోసియేషన్‌కు 5వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా భగత్‌సింగ్ యూత్ అసోసియేషన్‌కు 5వేలు, వివేకానంద యూత్ అసోసియేషన్‌కు 5వేల రూపాయలు, మదర్ థెరిసా యూత్ ఉత్సవకమిటికి ఒక్కోక్కటి 20వేల రూపాయల విలువైన 2 సౌండ్ బాక్సులకు మొత్తంగా 40వేలు, యువశక్తి యూత్ అసోసియేషన్, పెద్ద వాటర్ ట్యాంక్ దగ్గర ఉత్సవకమిటికి 5వేల రూపాయలు విరాళంగా అందజేసినట్లు వివరించారు. మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన గణేష్ ఉత్సవకమిటి నిర్వాహకులు తోలు తిరుపతయ్యకు 3వేలు, నర్సాయపల్లి గ్రామ గణేష్ ఉత్సవకమిటికి 2వేల రూపాయలు, గుడితండ యూత్ అసోసియేషన్‌కు వెయ్యి రూపాయలు, గుడితండ బంజారా యూత్ అసోసియేషన్‌కు 2500 రూపాయలు, రాజీవ్‌నగర్‌తాండ గణేష్ ఉత్సవకమిటి కార్యనిర్వాహకులు మేరావత్ రమేష్, మేరావత్ సూర్యలకు 5వేల రూపాయలు, కొల్కులపల్లి గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవకమిటికి 10వేల రూపాయలు మొత్తంగా మండలంలోని 23 ఉత్సవకమిటీలకు లక్షా 41వేల 500 రూపాయల విరాళాలు అందజేసి నవరాత్రోత్సవాల విజయవంతానికి తోడ్పాటునిచ్చినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిభావాల పెంపుకు తమవంతు సహకారం అందించాలని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి మాజీ సర్పంచ్ అనురాధరెడ్డి కోరారు,

# ఘనంగా ముగిసిన వినాయక నిమజ్జనోత్సవం



**మొదటిపేజీ తరువాయి...** ★దెబ్బడగూడలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో డీవీకే గ్రూప్ 1 లక్ష 38 వేల రూపాయలకు దక్కించుకున్నారు.అనంతరం భజన, ఆటపాటలతో గణనాథునికి నిమజ్జనానికి గంగమ్మ ఒడికి చేర్చారు.

★అగర్‌మియాగూడలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో లడ్డూ వేలంలో అందె రాములు యాదవ్ 55 వేలకు దక్కించుకున్నారు. హుండి వేలంలో అందె పర్వతాలు యాదవ్ 13 వేలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు అందె ప్రవీణ్ యాదవ్,బెల్లి శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్,శ్రీను,అజయ్, సాయి,కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ కలహాలతో వృద్ధ దంపతుల ఆత్మహత్య

## - రాస్నం గ్రామంలో విషాద ఛాయలు

**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 07)** మండలంలోని రాస్నం గ్రామంలో తీవ్ర మనస్థాపంతో ఓ వృద్ధ దంపతులు ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపింది.గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు.గ్రామానికి చెందిన మంచన్ పల్లి శ్రీనివాస్ రెడ్డి(60) భాగ్యమ్మ(55) దంపతులు.వీరికి ఇద్దరు కుమారులు కరణాకర్ రెడ్డి,దయాకర్ రెడ్డిలు ఉన్నారు.పెద్ద కుమారుడు వేరే గ్రామంలో చిన్న వ్యాపారం చేసుకుంటున్నాడు.చిన్న కుమారుడు గ్రామంలో తల్లిదండ్రుల వద్దే ఉంటున్నాడు.కుటుంబంలో నిత్యం గొడవలు జరుగుతుండేవని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ గొడవల వల్ల మనస్థాపానికి గురై మృతిచెంది ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కాగా శనివారం రాత్రి కూడా ఇంట్లో గొడవ జరిగినట్లు సమాచారం.ఆదివారం శ్రీనివాస్ రెడ్డి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడగా..అతని భార్య సమీపంలోని కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చింది.గ్రామంలో శ్రీనివాస్ రెడ్డి,భాగ్యమ్మలు మంచిగానే బతికారు.శ్రీనివాస్ రెడ్డి తండ్రి భీంరెడ్డి రాస్నం గ్రామానికి సర్పంచుగా పనిచేసినట్లు,శ్రీనివాస్ రెడ్డి కూడా అదే ఉమ్మడి రాస్నం గ్రామానికి ఉపసర్పంచుగా పని చేశారని గ్రామస్తులు గుర్తు చేస్తు న్నారు. ఇంత మంచిగా బతికిన దం పతులు ఆత్మహత్యకు పాలపడడం కలకలం రేపింది. ఈసంఘటన గ్రామంలో తీవ్ర విషాధం నింపింది.



మరోవైపు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# ఆత్మ స్థైర్యానికి, మనోధైర్యానికి

# కరాటే ఎంతో ముఖ్యమైనది....







**మొదటిపేజీ తరువాయి...** ఇప్పుడున్న సమాజంలో చిన్నప్పటినుండి తమను తాము కాపాడుకోవడానికి కరాటే నేర్చుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో మనిషి జీవితంలో ఇలాంటివి నేర్చుకోవడం వలన మనిషి ఆరోగ్యంగా కూడా ఉంటారని అన్నారు. అనంతరం అక్కడ విజేతలకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సక్సెస్ షోటో కాన్ టెక్నికల్ అడ్వైజర్ రవీందర్, ఫౌండర్ అనిల్ కుమార్, కోచ్ లు శ్రీనివాస్, రవి, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను ప్రాతినిధ్యం తపించే నాయకులు శశిధర్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(సెప్టెంబరు:7): మండల పరిధిలోని జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని జిల్లేడు గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా నేనున్నానని ముందుకొచ్చి పలు సమస్యలను పరిష్కరించారు. గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని ఆ గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బెక్క ము శశిధర్ కు విన్నవించారు. ఈ లా వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నా దని తెలిపారు. శశిధర్ వెంబడే జిల్లేడు గ్రామపంచాయతీ లోని రోడ్లలో గుంతలను జే సి బీ రప్పించి గ్రామంలో నీ గుంతలలో మట్టిని పోయించి తన స్వంత డబ్బుతో రొడ్డును బాగుచేయించరు. అతనిని గ్రామస్థులు ప్రశంశలు కురిపించారు. ఈ కార్యక్రమంలో మండ ల కిషన్ సెల్ అధ్యక్షుడు ఎల్లేస్వర్, మాసుల శత్యయ్యా, బాలయ్య, పొట్టి బాల్ చంద్రయ్య, కలీం, సురేశ్, ఎల్లారెడ్డి, ఆంజనేయులు, రమేశ్, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 35వేలకు లడ్డును దక్కించుకున్న బోయపల్లి సత్తిరెడ్డి తిరుమలత





**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07)** : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సూర్య యూత్ ఘననాథుడి నిమజ్జన శోభయాత్ర వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజుల పాటు పండితుల చేత పూజలందుకున్న గణపతి లడ్డు వేలం పాట యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ వేలం పాటలో అదే గ్రామానికి చెందిన ఘట్కేసర్ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి తిరుమలత 2లక్షల 35వేల రూపాయాలకు అత్యధికంగా వేలం పాడి లడ్డును దక్కించుకున్నారు. పూలు, పండ్లను వేలం పాటలో అల్వాల దర్శన్ గౌడ్ 28వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు.

ఈ మేరకు యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. అనంతరం రంగు రంగు విద్యుత్ దీపాల మధ్య, బ్యాండ్ మెల్లాలతో యువతి యువకుల సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయకుని శోభయాత్ర రంగ రంగ వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బాలగోని చిన్న నర్సింహ గౌడ్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, యంజాల భాస్కర్ గౌడ్, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, రమేష్, బిక్కు నాయక్, కృష్ణమూర్తి, బాలగోని శంకర్ గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, ఎట్టల్ రెడ్డి, కాసుల వెంకటేష్, కోటవెంకట రామిరెడ్డి, రాధారం యాదగిరి, శ్రీశైలం, ధర్న బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, మట్టా రమేష్, సింగారం మహేష్, సాగర్, సంజిత్, యంజాల శంకర్ గౌడ్, అల్వాల వెంకటేష్, జంగయ్య యాదవ్, హరీష్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు యంజాల శివ, బాత్కుల శ్రీకాంత్, అల్వాల సంతోష్ గౌడ్, రాఘురాం రెడ్డి, శ్రీకాంత్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, చిరంజీవి, లోకేష్, భవానీ శంకర్, ప్రదీప్, శాండీ ప్రణత్, వర్షిత్, బోయవల్లి మల్లారెడ్డి (మాన్విక్), ప్రన్విక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో ఎల్ఐసి పాలసీల వివరణ..



**బొంరాస్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి పాలమూరు జిల్లా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ పి. మధు కుమార్ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన బొంరాస్పేట మండలం రేగడి మైలారం గ్రామంలో ఆదివారం పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి గడపగడపకు ఎల్ఐసి పాలసీ ఉండాలని గ్రామ ప్రజలతో ప్రతి ఒక్కరు ఎల్ఐసి పాలసీ తీసుకోవడం వల్ల వాటి ప్రయోజనాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. ఎల్ఐసి సంస్థ మొట్ట మొదటగా సెప్టెంబర్ 1 1956లో ప్రారంభించారన్నారు.

245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు జాతీయ కరణతో స్థాపించబడిందని. మొట్ట మొదటగా ప్రధాన కార్యాలయం ముంబై లో ప్రారంభించారు. గ్రామీణం నుండి పట్టణం వరకు విస్తృతమైన నెట్వర్క్ ఉందని వివరించారు. ప్రతి గ్రామం లోనూ ఎల్ఐసి ఏజెంట్ ప్రజలకు అందుబాటులో ఉన్నారని. ఎన్నో ప్రైవేట్ కంపెనీలు పాలసీలు వచ్చాయని వాటిని ఎవరు కూడా నమ్మవద్దని అన్నారు. ప్రతి గ్రామంలోనూ ఎల్ఐసి ఏజెంట్ ఉన్నారని. ఎల్ఐసి ప్రయోజనాల ప్రీమియం గురించి ప్రజలకు వివరించి ఎల్ఐసి పాలసీ తీసుకోవడం జరుగుతుందని. వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాసరి చంద్రప్ప, పరమేష్, గ్రామ ప్రజలు కొడంగల్, సమస్త సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం కారణంగా కీసరగుట్ట

- చీర్యాల నృసింహస్వామి ఆలయాల ద్వారబంధనం
- ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు మూసివేత
- సోమవారం ఉదయం 6 గంటల నుంచి దర్శనాలు ప్రారంభం



**కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 7):** సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం, చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం సహా పరిసర ప్రాంతాల ప్రముఖ ఆలయాలు తాత్కాలికంగా ద్వారబంధనం చేయబడ్డాయి.

దేవస్థాన అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం మధ్యాహ్నం 1.00 గంటలకు ఆలయ ద్వారాలు మూసివేయబడ్డాయి. చంద్రగ్రహణం ముగిసిన అనంతరం, సెప్టెంబర్ 8వ తేదీ (సోమవారం) ఉదయం 4.00 గంటలకు సంప్రోక్షణ, స్వామివారి అభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6.00 గంటల నుంచి భక్తులకు సాధారణ దర్శనాలు, పూజా కార్యక్రమాలు పునఃప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా కీసరగుట్ట దేవస్థానం చైర్మన్/ఫౌండర్ ట్రస్టీ తాటకం నారాయణ శర్మ, చీర్యాల శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ భక్తులు సమయాన్ని అనుసరించి దర్శనాల కోసం రావాలని సూచించారు.

# సీసీ రోడ్లు ప్రారంభం....



**బొంరాస్ పేట్, దుద్యాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** దుద్దాల్ మండల పరిధిలోని ఆలేడు గ్రామంలో ఆదివారం మండల అధ్యక్షుడు ఔటి శేఖర్, మెరుగు వెంకటయ్యతో కలిసి గ్రామంలోని సిసి రోడ్లు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయంతొ కొడంగల్ నియోజకవర్గం ఇన్చార్జి తిరుపతి రెడ్డి, సహాయ సహకారంతో రాష్ట్రంలోనే దుద్యాల మండలం తిరుగు లేని అభివృద్ధి లక్ష్యంతో భారీగా నిధులు కేటాయిస్తూ వివిధ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని గ్రామాలకు ఏ సమస్య వచ్చిన తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన సహకారంతో అన్ని పనులు పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకారం వేణుగోపాల్ గారు, కృష్ణ, కాజా మియా, ఆలేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకు లు గొల్ల వెంకటయ్య, రాములు, నందిగామ మల్లప్ప, బొంపల్లి వెంకటేష్, గంగుల ఆంజనేయులు, దొడ్డికాడి ఆశన్న,గొల్ల కృష్ణప్ప, గ్రామస్తులు, పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పాంబండ గిరిప్రదక్షిణ..



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ వైభవంగా సాగింది. ఆదివారం పౌర్ణమి కావడంతో హిందు బంధువుల ఆధ్వర్యంలో పాంబండ గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అర్చకులు పాండుశర్మ శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం కల్పించారు. ప్రతీ ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పామండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేశారు.



# దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...

- కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ఇబ్రహీంపూర్ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం



**పరిగి రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):** గ్రామాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పరిగి మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ. 8 లక్షలతో చేపట్టే అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్దే తమ ధ్యేయమని వారు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరడి నర్సింలు, గోవర్దన్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, చాకలి నర్సింలు, సయ్యద్ సైద్, సయ్యద్ అప్రోచ్, కావాలి నరేందర్, ఉరడి కృష్ణ, నంది పెంటయ్య , నంది ఎల్లయ్య, జడల చంద్రయ్య, కొత్త అంజిలయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల రైతులకు అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు

▶▶ భూస్వాముల భూములు కాపాడడానికె ప్రభుత్వం ▶▶ కొత్త అలైన్మెంట్ పాత అలైన్మెంట్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి భూనిర్వాసితుల ధర్నా



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07) పాత అలైన్మెంట్ ప్రకారం రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి, జూలపల్లి, గౌరిపల్లి, చంద్ర ధన గ్రామాలకు చెందిన భూ నిర్వాసిత రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం అక్కడినుండి స్థానిక శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారి పై కి చేరుకొని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో చేపట్టారు. కొద్దిసేపు వాహనాలకు అంతరాయం ఏర్పడింది, పాత ట్రిపులర్ అలైన్మెంట్ మార్చారాన్ని నిరసిస్తూ భూ నిర్వాసితులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. విషయం తెలుసుకున్నపోలీసులు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వచ్చి నచ్చ చెప్పినప్పటికీ రైతులు శాంతించకపోవడంతో ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల భూ నిర్వాసిత రైతులు మాట్లాడుతూ భూస్వాముల భూములు కాపాడడానికె బడుగు బలహీన వర్గాల చెందిన రైతులకు ప్రభుత్వం అన్యాయం చేయడం తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, పాత అలైన్మెంట్ ప్రకారం రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేపట్టకపోతే ఎంతటి పోరాటానికైనా వెనుకాడమని వారు తేల్చి చెప్పారు. బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులకు ప్రభుత్వం అన్యాయం చేయడం తగదని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వేడుకున్నారు ఒకటి రెండు ఎకరాల భూములున్న మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మేము పొలాలను సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నామని అలాంటిది ట్రిబుల్ ఆర్ పేరుతో ప్రభుత్వం పేదల భూములను లాక్కోవడంతో తమ కుటుంబాలు రోడ్డున పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో తిరుమణి శ్రీశైలం గౌడ్, వెంకటస్వామి, మోహన్ రెడ్డి ,కృష్ణ స్వామి, మల్లేష్, వీరారెడ్డి ,నరసింహారెడ్డి మాధవరెడ్డి, ఆంజనేయులు, వివిధ గ్రామాల రైతులు ఉన్నారు.

# గిరిజన గురుకులంలో 'ఏఐ' పై జాతీయ సదస్సు

## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 07): షాద్‌నగర్ పట్టణ సమీపంలోని నూర్ కళాశాల భవనంలో కొనసాగుతున్న గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ పై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా పోలె తెలిపారు. తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ ఆద్వర్యంలో ఈ నెల 12, 13 తేదీలలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌పై ప్రత్యక్ష, పరోక్ష పద్దతులలో జాతీయస్థాయి సెమినార్‌లను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఐదు రాష్ట్రాలకు చెందిన వారు తమ ఆర్టికల్ ప్రెజెంటేషన్‌ను అందించేందుకు వస్తున్నట్లు ఆమె తెలిపారు. జాతీయ స్థాయి సదస్సులో ఉత్తమ ఆర్టికల్ ప్రెజెంటేషన్ చే సిన వారికి బహుమతులు అందజేయడంతో మిగిలిన పార్టిసిపెంట్స్‌కు సదస్సుకు సంబందించిన కిట్స్, సర్టిఫికెట్లు అందిచనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు సంబందించి మరిన్ని వివరాల కోసం 9703441345, 9705967553 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని అదేవిదంగా సదస్సులో ఆర్టికల్ ప్రెజెంటేషన్‌ను ఇవ్వాలనుకునేవారు ఈ నెల 10 లోపు తమ వ్యాస సంగ్రాహాలను పంపిచాలని తెలిపారు.

ఐఎమ్ఎస్‌సి స్పాట్ అడ్మిషన్లు ...

గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలో ఐఎమ్ఎస్‌సి లో స్పాట్ అడ్మిషన్‌లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ డాక్టర్ నీతాపోలె తెలిపారు. ఇందుకు గాను ఇంటర్మీటియట్‌లో ఎంపిసి, బైపిసి విభాగాలలో విద్యార్థులు కనీసం 40 శాతం మార్కులు సాదించి ఉండాలన్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మీషన్ పొందిన విద్యార్థులు ఇక్కడే పిజి కూడా పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. కళాశాలలో ఐఎమ్ఎసి లో 40 సీట్లు మాత్రమే ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు నేరుగా కళాశాలకు రావాలని, మరిన్ని వివరాల కోసం 8978942246, 957302105, 9703 441345 నెంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# రాగన్నగూడ వశిష్ట మోడల్ హైస్కూల్‌లో వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 07) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలోని వశిష్ఠ మోడల్ హైస్కూల్‌లో ఆదివారం వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వెలమ అసోసియేషన్ అఖిల భారత అధ్యక్షుడు పాపారావు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ వైద్య శిబిరంలో భృంగి ఆస్పత్రి ఎండీ డా.శిరీష్ ఆధ్వర్యంలో ఆర్థో, గైనకాలజీ పరీక్షలు చేశారు. ఏఐఎన్‌యూ డా.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో యూరాలజీ, ఆంన్డ్రాలజీ పరీక్షలు చేశారు. ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డా,డా. అనుదీప్ రావు ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు చేసి, అవసరమైన సూచనలు చేశారు. లయన్ ఆస్పత్రి డా.ఎంఎస్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, డా.సాయి ప్రశాంతి ఆధ్వర్యంలో దంత పరీక్షలు నిర్వహించారు. పొనగోటి రవీందర్‌రావు ఈ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వెలమ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మీనేందర్ రావు, జూపల్లి వెంకటేశ్వరరావు, బోయినపల్లి కిషన్ రావు, పొనుగంటి దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డు ఇవ్వాలి

## సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 07): భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ లేబర్ గుర్తింపు కార్డు ఇవ్వాలని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని ఆకులమైలారం గ్రామంలో సాధరణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... భవన నిర్మాణంలో కార్మికులు శ్రమతో కూడిన పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తున్నారని కానీ వారు ఉండడానికి గూడలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామాలలో తాపీ మేస్త్రీలు, నిరుపేద కార్మికులకు ఉండడానికి ఇంటి స్థలాలు చూపించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.కార్మికులందరికి లేబర్ గుర్తింపు కార్డు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుల సత్తయ్య, కార్యదర్శి శ్రీరాములు, కార్మికులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా 88 వేలకు లడ్డూ కైవసం చేసుకున్న అఫ్జల్‌బేగ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 07): కులమతాలకతీంగా దేవుడు అందరికి సమానం భావనతో పవిత్రమైన వినాయక లడ్డూను కాంగ్రెస్ పార్టీ మండల కోర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్ లడ్డూ దక్కించుకున్నారు. మండలంలోని నేదునూరులో అంబేద్కర్ యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం పాటలో అఫ్జల్ బేగ్ 88 వేల రూపాయలకు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగల్ల పుష్పదర్శన్ 48 వేలకు దక్కించుకున్నారు. ఈసందర్భంగా అఫ్జల్ బేగ్ మాట్లాడుతూ... వినాయకుని లడ్డూ పొందడం అదృష్టంగా భావిస్తున్నానని భగవంతుని ఆశీస్సులు ప్రజలందరి ఉండాలని ఆకాంక్షించారు. సామరస్యానికి చాటి నందుకు పలువురు గ్రామపెద్దలు అభినందించారు. లడ్డూ గ్రహితలకు నిర్వహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోమాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి,ఉపసర్పంచ్ శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి,గ్రామ నాయకులు బాలయ్య, సురేష్, సంజీవ, రాకేష్ గౌడ్, జంగన్ పాండు, మహేష్,సుధాకర్, అజరుద్దీన్,పర్వేజ్, అమీర్ బేగ్, ఇలియాజ్, కృష్ణ,నాగరాజు యువజన సంఘాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆనంద్ నగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07)బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆనంద్ నగర్ కాలనీలో రేనా క్లినిక్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆనంద నగర్ కాలనీ , దాత్రీ కాలనీ వాసులు వైద్య పరీక్షలను చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో క్యుసిడి ల్యాబ్స్ అధినేత రవీందర్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్లు రమేష్, గైనకాలజిస్ట్ డా. ఎలిజబెత్ మండేల, అధ్యక్షులు ఎమ్. శివరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండా ఆనందరెడ్డి, వి. భాస్కర రెడ్డి, గాజుల చంద్రశేఖర్, కె. చంద్రశేఖరరెడ్డి, సీనియర్ సిటిజన్లు కొంపెల్ల కామేశ్వరరావు, ఎన్ రామలింగం, ఉలిగేశ్వర్, టి. శంకర్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలపై మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

- పేద, మధ్యతరగతికి ఉపశమనం
- ఇన్సూరెన్స్ ప్రీమియాలపై జీఎస్టీ రద్దు
- నిత్యావసరాలపై పన్ను తగ్గింపు
- హర్షం వ్యక్తం చేసిన నాగారం బీజేపీ



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,07):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తున్నాయి. ఇన్సూరెన్స్ ప్రీమియాలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గింపు నిర్ణయం తీసుకున్నారు.

**జీఎస్టీ స్లాబుల్లో మార్పు:**

- నాలుగు శ్లాబులు (5%, 12%, 18%, 28%) తొలగించి, ఇకపై రెండు మాత్రమే - 5% మరియు 18% అమల్లోకి వస్తాయి.
- పేస్ట్, షాంపూ వంటి వస్తువులు 18% నుండి 5%కి తగ్గాయి.
- చిన్న కార్లు, టీవీలు, ఎసీలు 28% నుండి 18%కి తగ్గించబడ్డాయి.
- 33 లైఫ్ సేవింగ్ మందులపై జీఎస్టీ పూర్తిగా రద్దు కాగా, ఇతర ఔషధాలు 12% నుండి 5%కి తగ్గించబడ్డాయి.
- సర్జికల్ పరికరాలు, థర్మామీటర్లు, గ్లూకోమీటర్లు 5%కి చేరాయి.

**ఇన్సూరెన్స్ ప్రీమియాలపై జీఎస్టీ రద్దు**

- సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి రానున్న ఈ నిర్ణయం ప్రకారం, లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు అయింది.
- టర్మ్ లైఫ్, ఎండోమ్మెంట్, యులిప్, ఫ్యామిలీ ఫ్లోటర్, సీనియర్ సిటిజన్ పాలసీలన్నీ దీనిలో భాగమే.

**నాగారంలో పాలాభిషేకం:**

ఈ నిర్ణయాలను స్వాగతిస్తూ నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ - "మోడీ సుపరిపాలనలో తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించాయి. 'సబ్కా సాథ్ - సబ్కా వికాస్ - సబ్కా విశ్వాస్' సిద్ధాంతంతో భారత్‌ను ప్రపంచ పటంలో గర్వంగా నిలబెడుతున్నారు" అన్నారు. జిల్లా కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ మాట్లాడుతూ - "జీఎస్టీ తగ్గింపుతో పేదలకు నేరుగా లాభం చేకూరుతుంది. కాంగ్రెస్ పాలనలో ప్రపంచంలో 15వ స్థానంలో ఉన్న భారత జిడిపి, మోడీ నాయకత్వంలో మూడో స్థానానికి చేరుకోవడం దేశ పురోగతికి నిదర్శనం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం మహేందర్ గౌడ్, మామిడి జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్ గౌడ్, కర్ర వెంకటేశ్వర్, ఎలసాని నాగరాజు యాదవ్, సురేందర్ రెడ్డి, భువనేశ్వరి, మాధవరావు, కుసుమాల మల్లేష్, జ్యోతి పాండే, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, బీఎస్ఎన్ఎల్ రమేష్, వినయ్ రెడ్డి, నాగమల్లేశ్వరరావు, వెంకట చారి, ధర్మేందర్, కుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

- కాంగ్రెస్ మాత్రం ప్రతి లబ్ధిదారునికి కార్డు ఇస్తుంది
- మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్
- గోధుమకుంటలో 180 కొత్త కార్డుల పంపిణీ
- సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం



**కీసర, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 07:** కీసర మండలంలోని గోధుమకుంట గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేషన్ షాపు వద్ద 180 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారుల చేతులనే సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం జరపడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ - "పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. పేదలు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయారు. కానీ కాంగ్రెస్ మాత్రం నేరుగా లబ్ధిదారునికే ఇస్తోంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర కుమార్,కీసర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీర వినోద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగేటి పర్వత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుమతి, నాయకులు సత్తి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మంచాల శ్రీనివాస్, చీర లక్ష్మయ్య, చీర శేఖర్, చీర పాండు, కృష్ణ రెడ్డి, చీర జంగయ్య, చీర సతీష్, నాచారం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌జేఆర్ కాలనీలో మహాగణపతి లడ్డు వేలం పాట

- రూ.2,00,001కి రంగు చంద్రశేఖర్ - లలిత దంపతుల సొంతం



**కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 7):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాలలో గల ఎన్జేఆర్ కాలనీలో మహాగణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్జేఆర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, పురోహితులు భోజనపల్లి సుందరాచార్యుల పర్యవేక్షణలో శనివారం రాత్రి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఇందులో రంగు చంద్రశేఖర్–లలిత దంపతులు లడ్డూని అక్షరాల రూ. 2,00,001 కి కైవసం చేసుకున్నారు. ఇది ఎన్జేఆర్ కాలనీలో జరుగుతు న్న గణపతి నవరాత్రుల ఐదో సంవత్సరం. ఈ కాలనీలో ప్రత్యేకత ఏమిటంటే ప్రతి ఏడాది మట్టి గణపతినే ప్రతిష్టించడం.

**ప్రత్యేక పూజలు - హోమాల్లో భక్తుల సందడి:**

నవరాత్రులలో భాగంగా భోజనపల్లి సుందరాచార్యుల ఆధ్వర్యంలో బుధవారం సరస్వతి పూజ, శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించగా, ఆదివారం 9 హోమగుండాలతో మహాగణపతి హోమం ఘనంగా జరిగింది. కాలనీవాసులంతా పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎన్జేఆర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు మాట్లాడుతూ -"కాలనీలో జరుగుతున్న పూజలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఎటువంటి లోటు లేకుండా రోజు ఉదయం-సాయంత్రం గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్నాం" అని తెలిపారు. ఈ ప్రత్యేక పూజల్లో కీసర సీఐ ఆంజనేయులు, ఎస్ఐ లక్ష్మణ్, అలాగే బీజేపీ సీనియర్ నాయకులు జిల్లాల తిరుమల్ రెడ్డి,చిందం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బిఆర్ఎస్ నేతలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



**యాలాల్ మేజర్ న్యూస్ :(సెప్టెంబర్ 07)** పేర్కంపల్లి ఎన్కేపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి పీ విట్టల్ రెడ్డి పేర్కంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బిజె యాదప్ప ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి యాదప్పను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ప్రమాద సంఘటన జరిగిన తీరుని తెలుసుకున్నారు మీరు త్వరగా భగవంతుని కృపాకాటాక్షలతో కోలుకొని పునరంకితం అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు అదేవిధంగా ఎన్కేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందనెల్లి వెంకటేష్ ఇటీవల ప్రమాదశాత్తు గురైన విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాములు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి రాఘవపూర్ వెంకటయ్య చంద్రశేఖర్ రెడ్డి చిట్టి పటేల్ యువ నాయకులు విక్రం తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా పోచారం హనుమాన్ యూత్

## వినాయక శోభ యాత్ర

- లక్ష 75వేలకు లడ్డును కైవసం చేసుకున్న సామల నాగిరెడ్డి




**ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07) :** పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని లడ్డు వెలం పాట సాయంత్రం నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన సామల నాగిరెడ్డి అత్యధికంగా వేలం పాడి లక్ష 75వేల రూపాయలకు వినాయకుని లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. అనంతరం రంగు రంగు విద్యుత్ దీపాల మధ్య వినాయక నిమజ్జనం యాత్ర సాగించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేలం పాటలో గణపతి లడ్డును దక్కించుకున్న మాచి రెడ్డి గారి సంతోష్ రెడ్డి...



**మోమిన్ పెట్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 07):** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అందరి దృష్టిని ఆకర్షించేది గణేష్ లడ్డు వేలంపాట లంబోదరుడి చేతిలో ఉండె లడ్డును వేలం పాటలొ దక్కించుకుంటే వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేష్ ని లడ్డు వేలం పాట కోసం సర్వత్ర ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. వాడ వాడలా ప్రతి ఏటా లడ్డు ధరలు పెరగడమే తప్ప తగ్గడం లేదు. ఈ ఏటా ఎటు చూసినా గణపతి లడ్డు రికార్డ్ స్థాయిలో వేలు లక్షలు పలుకుతుంది.కాగా శనివారం శ్రీ సిద్ధి వినాయక అయోధ్య సేన మోమిన్ పెట్ ప్రభు మందిర్ వారి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని లడ్డు వేలం పాటలొ మండల పరిధిలోని వెల్చల్ గ్రామం మాజీ ఎంపీటీసీ సభ్యులు మాచి రెడ్డి గారి నరసింహారెడ్డి తనయుడు మాచి రెడ్డి గారి సంతోష్ రెడ్డి 81,000 రూపాయలకు దక్కించుకున్నరు. మాచి రెడ్డి గారి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ.... గణపతి లడ్డు దక్కడం చాలా సంతోషంగా ఉండాలని అన్నారు. ఆ గణేశుని ఆశీస్సులు ఎల్లవేళలా మాపై ఉండాలని ఆకాంక్షించారు.

# న్యూ మంక్స్ కుంగ్‌ఫు ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహణ



జిల్లేడు- చౌదరి గూడెం మేజర్ న్యూస్:( సెప్టెంబరు:7): ఈ రోజు చౌదరి గూడెం మండల పరిధిలోని కస్తూరిబా పాఠశాల లో నీ విద్యార్థులు, మరియు ఆయా పాఠశాలల విద్యార్థులకు కొందుర్గు లో నీ జి. ఎం గార్డెన్ లో నీర్వా ఇంఛారు. ఈ క్యాంపు కు విద్యార్థులు దాదాపు 100. మంది విద్యార్థు లు వచ్చారని రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ జిల్లేళ్ళ రమేశ్ తెలిపారు. రమేశ్ మాట్లాడుతూ వివిధ మండలాల పరిధిలోని అన్ని గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు ఆ నీ ఆయన తెలిపారు. విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని తమ తమ ప్రతిభను కనబరిచారు అని ఆయన అన్నారు. ఆ విద్యార్థుల్లో 20. మంది విద్యార్థు లు గ్రీన్ బెల్ట్ సాధించారు. 10. మంది విద్యార్థుల కు ఆరెంజ్ బెల్టు లను సాధించారు, మరో 10. మంది విద్యార్థు లు ఎల్లో బెల్ట్ గ్రేడ్లను సాధించారు అని రమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫౌండర్ అండ్ టెక్ డైరెక్టర్ ఎం జే ఎస్ కే ఏ ఐ. కాజపాష మాస్టర్ చేతుల మీదుగా బెల్టు లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రామ్, మాస్టర్ జడ్చర్ల సత్యం, హైదరాబాద్ యోగేష్ యాదవ్, షాద్ నగర్ మాస్టర్ బాలకృష్ణ, స్థానిక మాస్టర్ బ్రూస్లీ కుంపు మాస్టర్ నందు, గిరి, నరేశ్, రామకృష్ణ, ప్రభు, అనిల్, రాజు, గణేశ్, నిర్మల్, ఎస్. గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట్ మండలంలో గణనాథుడి లడ్డు రికార్డు బ్రేక్ చేసింది

గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07) దేశంలోనే ఎక్కడ లేని విధంగా గండిపేట్ మండలంలో గణనాథుడి లడ్డు ప్రసాదం రికార్డు బ్రేక్ చేసింది. మండల పరిధిలోని సన్ సిటీ రిచ్మండ్ విల్లాస్ లో 2. 32 కోట్ల రూపాయలు పలకగా ఈ ప్రాంతంపై ఒక్కసారిగా అందరి దృష్టి పడింది. దీంతోపాటు మై హోమ్ అవుతార్ లో 52 లక్షలు పలికింది. ఇలా వచ్చిన డబ్బుతో అనాధ పిల్లల చదువులకు వినియోగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



హైదర్ షాకోట్ శివాజీ యూత్ అసోసియేషన్ గణపయ్య లడ్డుని 1, 2,000కి కాటా శేఖర్ గౌడ్ వేలంపాటలో దక్కించుకున్నారు.



హైదర్ షాకోట్ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారి గణనాథుడి లడ్డు 1. 50 లక్షలకు రూపాయలకు. 41000 విజయ్ కుమార్ దక్కించుకున్నారు.

# సీతామాజెస్టిక్ అపార్ట్‌మెంట్‌లో గణేష్ ఉత్సవ వైభవం





బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 07) : సీతాహోమ్స్ కాలనీ సీతామాజెస్టిక్ అపార్ట్మెంట్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన లడ్డూ వేలం, కలశం మరియు ధోతి%-%కండువా వేలం ఉత్సాహభరితంగా జరిగింది. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ సీతాహోమ్స్ కాలనీ సీతామాజిస్టిక్ అపార్ట్మెంట్లో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గల గణనాథుని భక్తిశ్రద్ధలతో నవరాత్రుల పూజలు అందుకున్న దేవేవ కృపాకటాక్షాలతో ఆ ప్రసాదాలను వేలం పాటల్లో గెలుచుకున్నారు. వేలంలో లడ్డూ రూ 66,500 కి యాదగిరి సాయి కుమార్ - సుధారాణి దంపతులు దక్కించుకున్నారు. అదే దంపతులు కలశాన్ని కూడ రూ 57,000 కి సొంతం చేసుకున్నారు. స్వామివారి ధోతి %�よ% కండువా వేలంలో పందిరి జగన్ %-% మౌనిక దంపతులు రూ 30,000 కి కైవసం చేసుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మీర్ పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ కమిటీ ఇన్‌ఛార్జి బొర్రా సురేదర్ రెడ్డి హాజరై విజేతలకు గణనాథుని ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సురభి శ్రీధర్ రావు, యాదగిరి సాయి కుమార్, వి. ప్రవీణ్ కుమార్, ఏ. ప్రవీణ్ కుమార్, నైతిక రెడ్డి, సాత్విక్ రెడ్డి, అఖిల్, పండు, ఆకాష్, ఫణి, చిట్టి, హేశాంత్, చింటూ, మింటూ, రాజు తదితరులు, అపార్ట్మెంట్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసిందినీ పలువురు కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. యాకుత్పురా రామచంద్ర నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ జాకీ (20) బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి, జల్ పల్లి మున్సిపాలిటీ షాహిన్ నగర్, ఆక్సిజన్ హాస్పిటల్ లో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం ఉదయం 6:50 గంటలకు పని ముగించుకుని తన సోదరుడి తో కలిసి పల్సర్ బైక్ పై షాహిన్ నగర్ నుండి బార్కాస్ వైపు ప్రయాణం చేస్తుండగా, షాహినగర్ ఉస్మానియా హోటల్ సమీపంలో ప్రమాదవశాత్తు బైక్ స్కిడ్ అయ్యి డివైడర్ను ఢీ కొట్టింది. దీంతో సయ్యద్ జాకీ అక్కడికక్కడే మృతి చందగ, అతని సోదరుడు తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతి చెందిన వ్యక్తిని ఉస్మానియా మార్చురీకి తరలించి, గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా మహా గణనాథుడి శోభాయాత్ర

### "నాదర్గుల్ గ్రామంలో విశేష సందడి గణనాథుడి శోభయాత్రలో...అందెల శ్రీరాములు"




బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 07): నాదర్గుల్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ లో ఏర్పాటు చేసిన గణనాథుడి శోభయాత్ర సందడిలో అందెల శ్రీరాములు హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా గణనాథుడి నిమజ్జన మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీరాములు ని ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ... "నవరాత్రులు పూజలు అందుకున్న మహాగణపయ్య ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలి కోరుకున్నారు. ఈ ఉత్సవాలు సామాజిక ఐక్యత, సాంప్రదాయ విలువలను చాటిచెప్పే ఈ వేదికలు అని పేర్కొన్నారు. ఈ మహోత్సవంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బిజెపి సీనియర్ నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

## పాత జాతీయ రహదారి పక్కన గుర్తుతెలియని వృద్ధుడి శవం



నందిగామ, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 07): నందిగామ మండలం నూజివీడు విత్తనాల కంపెనీ సమీపంలో పాత జాతీయ రహదారి పక్కన సుమారు 70యేండ్ల వృద్ధుడి శవాన్ని స్థానికులు గుర్తించారు. ఒంటిపై లుంగీ మినహా ఇతర ఎలాంటి దుస్తులు లేక శవమై పడివున్న ఈ వృద్ధుడు ఎక్కడినుండి వచ్చాడో పాపం అనుకుంటూ స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతిచెందిన వృద్ధుడి గురించి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# షాహీన్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం

### "పల్సర్ బైక్ స్కిడ్.. యువకుడు మృతి, బంధువు తీవ్రంగా గాయాలు"



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 07): బాలాపూర్ పీ ఎస్ పరిధిలోనీషాహీన్ నగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 ఏళ్ల యువకుడు దుర్మరణం చెందగా, అతని బంధువు తీవ్రంగా గాయపడ్డాడు. బాలాపూర్ సిఐ ఫిర్యాదు మేరకు వెల్లడించిన వివరాలు...మృతుడు సయ్యద్ జాకీ (20), సయ్యద్ అనాస్ కుమారుడు, యాకూత్‌పురా రామచంద్రనగర్ నివాసి. షాహీన్‌నగర్‌లోని ఆక్సిజన్ హాస్పిటల్‌లో ఉద్యోగి, ఆదివారం ఉదయం దాదాపు 6:50 గంటలకు, తన బంధువుతో కలిసి పల్సర్ బైక్‌పై పని ముగించుకుని షాహీన్‌నగర్ నుండి బార్కాస్ వైపు వెళ్తుండగా, ఉస్మానియా హోటల్ సమీపంలో బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టింది.తీవ్ర గాయాల కారణంగా సయ్యద్ జాకీ అక్కడికక్కడే మృతి చెందాడు, అతని బంధువును తీవ్ర గాయాలతో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం అందుకున్న బాలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటన అందరికీ గుర్తు చేస్తోంది.. రోడ్లపై వేగ నియంత్రణ, జాగ్రత్త, మరియు హెల్మెట్ ధరించడం ప్రాణరక్షకాలు కలిగి ఉంటాయని బాలాపూర్ సిఐ ఎం. సుధాకర్ కోరారు.

# శివాజి నగర్‌లో లడ్డు వేలం 1లక్ష 51వేల రూపాయలు..



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 7): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్ శివాజ నగర్‌లో గౌరి తనయ యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద లడ్డు వేలం పాట నిర్వహించగా బిఆర్‌ఎస్ సిని యర్ నాయకులు ఏర్పుల శ్రీకాంత్ 1లక్ష 51వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మట్లాడుతూ గణ నాథుని ఆశీస్సులతో అందరు సుఖ సంతోషాలతో ఉండాలని కొరారు. వేలంలో లడ్డుని గెలుసు కొవడం చాలా అదృష్టంగా భావిస్తు న్నాన న్నారు. కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణనాథుని ఊరేగింపు



కూకట్ పల్లి,మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధు కాలనీలో

శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథుని ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అలంకరించిన గణనాథుడి విగ్రహాన్ని భక్తులు మంగళ వాద్యాలు, భక్తి గీతాల నడుమ ఊరేగించారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంలో మొదటి లడ్డును 1,05,000 రూపాయలకు రాజు దంపతులు, రెండవ లడ్డూ 76,000 రూపాయలకు శ్రీనివాస్ రావు దంపతులు దక్కించుకున్నారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికులు పెద్దఎత్తున హారతులు సమర్పిస్తూ, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో ఊరేగింపులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో కాలనీలో ఐకమత్యం, అభివృద్ధి, శాంతి సౌభ్రాతృత్వాలు మరింత పెరుగుతాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, నాగేష్, రవి, రాజయ్య, బలరాం, రాంచేందర్ రావు, రాజు, తేజ, రోహిత్, సాయి తేజ, వర్షిత్, కార్తీక్, కౌశిక్, రాధిక, అమృత, చంద్రకళ, సారిక,రజిత, సంగీత, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాలు ఊరేగింపులో ఆకట్టుకున్న దేవతామూర్తుల వేషధారణలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గణేష్ శోభా యాత్రలో భాగంగా శనివారం రాత్రి మల్కాజి గిరిలో వినాయక విగ్రహాలు ఊరేగింపు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. పలు కాలనీ లలో వివిధ అసోసియేషన్ల ఆధ్వర్యంలో నెల కొల్పిన గణేష్ విగ్రహాలను సమీప చెరువుల లో నిమజ్జనానికి తరలించారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి ఎస్ పీ నగర్ లో శ్రీకాంత్, బన్నీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం సఫిల్ గూడ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ ఊరేగింపులో విచిత్ర వేషాధారణతో,దేవతామూర్తుల వేష ధారణలో కళాకారులు భక్తులను ఆకట్టుకు న్నారు. సంప్రదాయబద్ధంగా పలు దేవతా మూర్తుల వేషాధారణతో, వారి హావభావాల తో తిరుగుతూ శోభాయాత్రలో కనువిందు చేశారు.




# గణనాథుని మండపం వద్ద అన్నప్రసాద వితరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సాయినాథపురం నవ యుగ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని మండ పం వద్ద ఆది వారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ హజరై గణనాథుడిని దర్శనం చేసుకుని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆర్గనైజర్ బాలాజీ, రామకృష్ణ లను ఆయన సన్మానిం చారు. ఎంతో వైభవంగా గణేష్ ఉత్సవాలు నిర్వహి స్తున్న వీరికి ఆ గణనా థుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కార్పొరేటర్ శ్రవణ్ కోరుకున్నారు.

## గాయత్రి హిల్స్‌లో గణనాథుడి మహాప్రసాద లడ్డూ కైవసం

"రూ. 25,116కు ఈశ్వరోజు లిఖిత్ చారి సొంతం"



బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 07): గాయత్రి హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 2 లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ మహా గణనాథుని లడ్డు ఈశ్వరోజు లిఖిత్ చారి కైవసం చేసుకున్నారు.శీబడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, వార్డ్%-19 %గాయత్రి హిల్స్ కాలనీ రోడ్ నెం.2లో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ గణేష్ మండపం ఆధ్వర్యంలో గణనాథుడి మహా ప్రసాద లడ్డూ వేలం ఘనంగా నిర్వహించారు.ఈ వేలంలో అదే కాలనీలో నివసిస్తున్న బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వరోజు బాలేష్ చారి కుమారుడు ఈశ్వరోజు లిఖిత్ చారి మహా ప్రసాద లడ్డును రూ 25,116 కు గెలుచుకున్నారు.లడ్డూను దక్కించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని బాలేష్ చారి తెలిపారు.ఈకార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07) హిమగిరి నగర్ కాలనీ లోని జై మాతా ది యూత్ అసోసియేషన్ వారి గణనాథుడి లడ్డు 66 వేల రూపాయలకు పెద్ద లడ్డు అభిలాష్ గౌడ్ వేలంపాటలో దక్కించుకోగా. 63 వేల రూపాయలకు చిన్న లడ్డు సాయి తేజ కైవసం చేసుకున్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ మహంకాల్ కమిటీ సభ్యులు విష్ణు ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాథున్ని శనివారం రాత్రి స్థానిక యువకులు అంకం జగన్, మన్న రవికుమార్, రమేష్, కిట్టు, జాకీర్, దర్శించుకుని, గణేష్ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# విజయవంతం..!!

ముషీరాబాద్ మేజెర్ న్యూస్ :రామభక్త హనుమాన్ చౌని లోయువత జయవంతంగా గణేష్ నవరాత్రులు నిర్వహించారు.

### మోమిన్ పేట్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిపై

# కాంగ్రెస్ పార్టీలో ముసలం...

**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):**గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిపై అంతర్గత సమావేశాలు కొనసాగుతున్నా యి. ప్రస్తుతం అధ్యక్షునిగా మన్నే శంకర్ బీసీ వర్గానికి చెందిన వారు కావడంతో ఇటీవల మండల అధ్యక్ష పదవి పై పార్టీ దరఖాస్తులు స్వీకరించింది. ఓసీ మరియు ఎస్సీ సామాజిక వర్గాల నుంచి చాలామంది ఆశావహులు అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్ నాయకుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు అధిష్టానం దృష్టికి వెళ్ళింది. ఈ విషయాన్ని స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి సైతం స్థానిక నాయకులు తీసుకెళ్లారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్టీ పరంగా అమలు చేస్తామన్న నేపథ్యంలో పార్టీ రెండు గ్రూపులుగా చీలింది. ఇలాగే గ్రూపులు కొనసాగితే పార్టీకి నష్టం వాటిల్లుతుం దని పరిశీలకులు పేర్కొంటున్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న మన్నే శంకర్ ను తొలగించాలని సీనియర్ నాయ కులు సంవత్సర కాలంగా అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై స్పీకర్ ప్రసాద్ కుమార్ సమస్య పరిష్కరించాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరుతున్నారు.

# బీటీ రోడ్డును త్వరలో ప్రారంభించడానికి కృషి చేస్తా..

● మాజీ మంత్రి,
ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**కందుకూరు,మేజర్న్యూస్ (సెప్టెంబర్ 07):**

బీటీ రోడ్డును ప్రారంభించేందకు కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సబితారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చర్ల నుండి పోతుబండ తండా వరకు బీటీ రోడ్డుకు రూ. 2.72 కోట్ల రూపాయలు మంజూరి కావడంతో ప్రారంభించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు వివరించారు.

వెంటనే కాంట్రాక్ట్, అధికారులతో మాట్లాడి త్వరగా ప్రారంభించాలని ఆదేశించినట్లు తెలిపారు.



: సబితారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గ్రామంలో వీధిదీపాలు మంజూరు చేయాలని కోరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేరంగుల మోహన్, బండ నర్సింహ, దేరంగుల శ్రీనివాస్, వరికుప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున్ కాలనీ అభివృద్ధి కమిటీ ఎంపిక



మల్లికార్జున్ కాలనీలో నూతనంగా
ఎంపికైన అభివృద్ధి కమిటీ

**ఫరూఖ్నగర్, మేజర్న్యూస్ (సెప్టెంబరు 07) :** షాద్నగర్ మున్సిపల్ పరిధిలోని పరిగిరోడ్లో గల మల్లికార్జున్ కాలనీలో ఆదివారం కాలనీవాసులంతా కలిసి అభివృద్ధి కమిటీని ఎంపిక చేశారు. నూతనంగా ఏర్పాటయిన కమిటీ కాలనీ అభివృద్ధి కోసం రెండు సంవత్సరాల పాటు పని చేయనుంది. ఇందులో బాగంగా కమిటీ అధ్యక్షుడగా బర్మలి జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచ న్పల్లి రమేశ్గౌడ్, గౌరవ అధ్యక్షులుగా ఆగీరు శ్రీనివాస్, పురుషోత్తం, ఉపాధ్యక్షులుగా కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బెన్నూరి రాజేశ్, గుర్రంపల్లి మల్లేష్, కోశాధికారిగా రఘు నాయక్, కార్యర్శులుగా పరమేశ్వర్ రెడ్డి, రమేశ్ గౌడ్, మల్లారెడ్డి, హరీష్ , కార్యవర్గ సభ్యులుగా సాయికుమార్, మధుసుధన్ రెడ్డి, దొంతుల సురేశ్, జగన్ ముదిరాజ్, వెంకటేశ్, ప్రవీణ్ రెడ్డి, కావలి శ్రీనివాస్, గండి మహేశ్, కోటేశ్, నర్సింహులు, సలహాదారులుగా బద్రప్ప, రాంచంద్రాచారి, శేఖర్ గౌడ్, చేగూరి రాఘవేందర్ గౌడ్, లింగం, సంజీవ్ రెడ్డి, బలవంతరెడ్డిలు ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని కాలనీ వాసులు శాలువాలతో సన్మానించారు.

# శంకర్పల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం...



**శంకర్పల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 7)** శంకర్పల్లి మున్సిపల్ మరియు మండలలోని గ్రామాలలో వినాయక నిమర్జనం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, భజన బృందాలతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. నవరాత్రుల్లోని ఆఖరి రోజున వినాయకుని చేతులోని లడ్డు వేలంపాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొన్నారు. శంకరపల్లి విఠలేశ్వర ఆలయంలోని గణనాథుని వద్ద లడ్డూ వేలం పాటలో రూ. 9,011,116లకు పవన్ కుమార్ రెడ్డి కైవసం చేసుకున్నారు. శేరిగూడ లో గ్రామపంచాయతీ విఘ్నేశ్వరుని వద్ద రూ. 9,01,000లకు మాజీ సర్పంచ్ సత్యనారాయణ లడ్డును కైవసం చేసుకున్నారు. శంకర్పల్లిలోని వివేకనంద యూత్ విగ్నేశ్వరుని వద్ద రూ. 2,60,000 లకు కిరణ్ గౌడ్ బ్రదర్స్, గణేష్ యూత్ విగ్నేశ్వరుని వద్ద రూ. 62,555 లకు మా విలేజ్ రెస్టారెంట్ వారు లడ్డూను కైవసం చేసుకున్నారు.



## మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి బిఆర్ఎస్ సీనియర్ పి.విటల్ రెడ్డి



**యాలాల్ మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 07)** మండల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాతృమూర్తి తాళ్లపల్లి సరోజనమ్మ ఏడవ రోజు సందర్భంగా తాండూర్ పట్టణంలోని వాసవి కాలనిలోని వారి నివాసానికి వెళ్లి సరోజన్నమ్మ ఫోటోకు పూల మాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించిన ఈ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ పట్లోళ్ల నర్సిములు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి రాఘవపూర్ వెంకటయ్య చంద్ర శేఖర్ రెడ్డి చిట్టి పటేల్ రఘురెడ్డి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు రూప్సింగ్కు సన్మానం



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 07):**
దోమ మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ దిర్సంపల్లి ప్రధానోపాధ్యాయుడిగా రూప్సింగ్ ప్రమోషన్ పొందిన సందర్భంగా పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ .రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తారని, విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేసిన రూప్సింగ్ వంటి ఉపాధ్యాయులు పదోన్నతి పొందడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు

# ఉచిత డ్రైవింగ్ శిక్షణ

● సెప్టెంబర్ 15లోగా దరఖాస్తులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 07):**
ఉపాధి కోసం ప్రయత్నిస్తున్న క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు శుభవార్త. స్వతంత్రత, ఆత్మవిశ్వాసం మరియు ఆదాయం పెంపు దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత డ్రైవింగ్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ శిక్షణలో మహిళల కోసం ప్రత్యేకంగా స్కూటర్, ఇ-ఆటో డ్రైవింగ్ శిక్షణను అందించనున్నారు.

మహిళా శిక్షకుల పర్యవేక్షణలో శిక్షణ అందించబడుతుందని, లైసెన్స్ కల్పనతో పాటు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణ, శిక్షణ అనంతరం ఉద్యోగం లేదా ఉపాధి కల్పన, అలాగే ఉద్యోగంలో కొనసాగేందుకు సహాయం వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ కార్యక్రమం జిల్లాలోని కూకట్పల్లి ఆల్విన్ కాలనీలో నిర్వహించబడనుంది. ఆసక్తి గలవారు తప్పనిసరిగా సెప్టెంబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 9000168256, 8978862299 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ శిక్షణకు 18 సంవత్సరాల పైబడినవారు మాత్రమే అర్హులు. ఆధార్ కార్డు తప్పనిసరి. ఉపాధి కోసం చూస్తున్న క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు మాత్రమే ఈ అవకాశం కల్పించబడుతుందని స్పష్టం చేశారు.

మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారిణి జి.కాంతమ్మ ఒక ప్రకటనలో పేర్కొంటూ, "అర్హులైన క్రిస్టియన్ మైనారిటీ మహిళలు ఈ అరుదైన అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి. స్వయం ఉపాధి, ఆత్మవిశ్వాసం పెంపు కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది" అని సూచించారు.